www.prajasakti.com

ప్రజాశక్తి

సోమవారం 24 మార్చి 2025

5

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ

రోడ్డు నిర్మాణాల్లో నాణ్యత పరిశీలన

ప్రజాశక్తి - రామచంద్రపురం

నియోజకవర్గంలో నిర్మించిన మెయిన్ రోడ్డు పనుల్లో నాణ్యతను క్వాలిటీ కంట్రోల్ అధికారులు ఆదివారం పరిశీలించారు. ద్రాక్షారామ - పాణింగపల్లి రోడ్డు, ఎర్ర పోతవరం - శివల రోడ్డు, దంగేరు- శివల రోడ్లను క్వాలిటీ కంట్రోల్ సిఇ వెంకటేశ్వరరావు, ఎస్ఇ భాస్కరరావు, డిఇఇ హరిప్రసాద్ రెడ్డి పరిశీలించారు. ఈ రోడ్ల నిర్మాణంలో నాణ్యత సంతృప్తికరంగా ఉందని అధికారులు తెలిపారు. ఇరిగేషన్ నీటిపారుదల శాఖలు కాలువల్లో నుంచి తీసిన మట్టిని మెయిన్ రోడ్లపై వేయడానికి సరిచూసుకోవాలని ఆర్అండ్‌బి అధికారులకు సూచించారు. కార్యక్రమంలో డిఇ సూర్యనారాయణ, ఆర్అండ్‌బి అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



ఎర్ర పోతవరం వద్ద పరిశీలిస్తున్న అధికారులు

కోతకు సిద్ధంగా దాళ్వా

▸ నియోజకవర్గంలో45 వేల ఎకరాల్లో వరి సాగు

ప్రజాశక్తి - రామచంద్రపురం

ప్రస్తుతం దాళ్వా వరి చేలు కోతకు సిద్ధమయ్యాయి. రామచంద్రపురం నియోజకవర్గం లోని కె. గంగవరం కాజులూరు, రామచంద్రపురం రూరల్ మండలాల్లో వరి విస్తారంగా పండుతుంది. రామచంద్రపురం రూరల్ మండలంలో 17వేల ఎకరాలను, కె.గంగవరం మండలంలో 15 వేల ఎకరాల్లోనూ, కాజులూరు మండలంలో 13 వేల ఎకరాల్లోనూ వ్యారిసి సుమారు 45 వేల ఎకరాల్లో వరి పంట కోతకు సిద్ధమవుతోంది. ప్రస్తుతం కొన్నిచోట్ల పంట మరో వారం పది రోజుల్లో కోతల కోసే అవకాశం ఉండగా మరికొన్ని ప్రాంతాల్లో ఆలస్యంగా నాట్లు వేసింది చోట్ల ఏప్రిల్ 15 కి వరి పంట సిద్ధమవుతుంది. రైతులు ఖర్చులకు వెనకాడకుండా అధిక పెట్టుబడులు పెట్టడంతో పంట ఆశాజనకంగా ఉంది. దీనితో రైతులు హర్షం వ్యక్తం చేస్తుండగా, కొన్నిచోట్ల చివరి దశలో సాగునీరు అందడం లేదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడు వాతావరణం ప్రతి ఏటా ఏప్రిల్, మే నెలలో తుఫానులు భారీ వర్షాలు కురవడంతో రైతులు వంటలు పండించేందుకు భయపడుతున్నారు ఈ ఏడాది ప్రారంభంలో అధిక వర్షాలు కురవడంతో ప్రస్తుతం వాతావరణం అనుకూలిస్తుంది. అయితే అల్పపీడనద్రోహ ఏర్పడి మూడు రోజులపాటు వడగండ్ల వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలపడంతో రైతులు కాస్త ఆందోళన గురవుతున్నారు. కోనసీమ జిల్లాల్లో రైతన్నలు దాళ్వా పంటలకే అధికంగా పెట్టుబడులు పెడతారు. దీనివల్ల ఎకరాకు 50 నుండి 60 బస్తాలు పంట దిగుబడి వస్తుందని రైతులు ఆశిస్తున్నారు. అధిక శాతం మంది రైతులు బొండాలు రకం ధాన్యాన్ని నాట్లు వేశారు. బొండాల రకానికి మార్కెట్లో మంచి డిమాండ్ ఉండడంతో ఉంటుందని రైతులు భావిస్తున్నారు. వాతావరణం అనుకూలించి రైతన్నలకు పంట చేతికి వస్తే ఇక పండగే. అయితే ఈ ఏడాది వాతావరణం రైతులకు ఎంతవరకు మేలు చేస్తుంది అనేది వేచి చూడాల్సి ఉంది.



వేగాయమ్మ పేట వద్ద కోతకు సిద్ధంగా ఉన్న వరి చేలు

పెట్టుబడులు విపరీతంగా పెరిగాయి

దాళ్వా పంటలకు ప్రతి ఏడాది ఖర్చులు విపరీతంగా పెరుగుతున్నాయని దీంతో వ్యవసాయం చేయాలంటేనే కత్తి మీద సాము లా ఉంటుందని కౌలు రైతు దొంగ మీరయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఎరువులతోపాటు పురుగుమందుల ధరలు విపరీతంగా పెరగడంతో రైతులకు పెట్టుబడి అధికమవుతుందని ఆయన వివరించారు. దీంతోపాటుగా వ్యవసాయ కూలీలు కూడా దొరకడం లేదని కూలి రేట్లు కూడా విపరీతంగా పెరగడంతో కౌలు రైతులకు ఆదాయం అంతంత మాత్రమే ఉంటుందని ఆయన తెలిపారు. ఉపాధి హామీ పథకంలోని కూలీలను వ్యవసాయ పనులకు ఉపయోగించడం వల్ల రైతులకు కొంత మేలు జరిగే అవకాశం ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు. దీంతోపాటుగా ఎరువులు పురుగుమందుల ధరలు అదుపులో ఉంచేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

సిటి స్కాన్ సెంటర్ ఏర్పాటు అభినందనీయం

రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాష్

ప్రజాశక్తి - రామచంద్రపురం

పట్టణంలో అత్యవసర రోగులకు అవసరమైన సిటి స్కానింగ్ ఏర్పాటుచేయడం అభినందనీయమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. పట్టణంలో శ్రీ వెంకటేశ్వర స్కానింగ్ సెంటర్ ఆధ్వర్యంలో డాక్టర్ పి.ఆనంద్ భాస్కర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సిటీ స్కాన్ మెషీన్‌ను ఆదివారం మంత్రి వాసంశెట్టి సుభాష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సిటీ స్కానింగ్ సెంటర్ పరిసర ప్రాంత రోగులకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. దీనిని ఏర్పాటు చేసిన ఆనంద భాస్కర్‌ను అభినందించారు. ఈ కార్యక్రమ ంలో వైసిపి నాయకులు పిల్లి సూర్యప్రకాష్, కమల నర్సింగ్ హోమ్ డాక్టర్ సి.రామారావు, ప్రసూతి వైద్యులు డాక్టర్ కవిత, సీనియర్ వైద్యులు డాక్టర్ వెంకటరత్నం, తాతారెడ్డి, రవ్వ భూషణం, బాల, ఆర్ఎంపి వైద్యులు పిఎంపి వైద్యులు పాల్గొన్నారు.



ప్రారంభిస్తున్న మంత్రి సుభాష్

నేడు ఇరిగేషన్ అధికారులతో మంత్రి సమీక్ష

రామచంద్రపురం నియోజవర్గంలో సాగు నీటి ఎద్దడి లేకుండా, అధికారులు తీసుకునే చర్యలపై సోమవారం ఉదయం 10:30 గంటలకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. పట్టణంలోని లయన్స్ క్లబ్ కళ్యాణ మండపంలో ఇరిగేషన్ అధికారులు, డిస్ట్రిబ్యూటరీ కమిటీ అధ్యక్షులు, కార్యదర్శులు, ఈ సమావేశానికి హాజరుకావాలని మంత్రి కార్యాలయం ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా సాగునీటి ఎద్దడి ఎదుర్కొంటున్న రైతులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తారు. కాజులూరు మండలంలోని పలు ప్రాంతాలు ఆండ్రంగి గ్రామంలోను సాగునీటి ఎద్దడి దీంతో రైతులు నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో రైతులు నీటిపారుదల శాఖ అధికారులతో మంత్రి సమావేశం ఏర్పాటు చేశారు.

నేడు యథావిధిగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక

ప్రజాశక్తి - అమలాపురం

ప్రజా సమస్యల పరిష్కార వేదిక గ్రీవెన్స్ కార్యక్రమం ఈనెల 24 సోమవారం ఉదయం 10 గంటల నుండి యథావిధిగా కలెక్టరేట్లోని గోదావరి భవన్ లో నిర్వహిస్తారని కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు తమ సమస్యలను జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకువచ్చి పరిష్కార మార్గాలు పొందాలని ఆయన విజ్ఞప్తి చేశారు. జిల్లా స్థాయితో పాటు డివిజన్, మండలం, మున్సిపల్ స్థాయిలో కూడా ఈ కార్యక్రమం నిర్వహిస్తారని కలెక్టర్ అన్నారు .డివిజన్ స్థాయి ఈ కార్యక్రమం జిల్లాలోని మూడు రెవెన్యూ డివిజనల్ అధికారుల కార్యాల యాలలో నిర్వహిస్తారని డివిజనల్ స్థాయి అధికారులు అందరూ సంబంధిత రెవిన్యూ డివిజనల్ అధికారి వారి కార్యాలయాలలో పాల్గొంటారన్నారు. మండల స్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం సంబంధిత మండల పరిషత్ కార్యాలయాల్లో నిర్వహిస్తారని ఈ కార్యక్రమంలో సంబంధిత మండల తహశీల్దార్లు, మండల అభివృద్ధి అధికారులతో పాటు మండల స్థాయి అధికారులు తప్పని సరిగా కార్యక్రమంలో పాల్గొనాలని కలెక్టర్ తెలిపారు.

రాజ్యాంగ పరిరక్షణకు కృషి చేయాలి

ప్రజాశక్తి - ముమ్మిడివరం

గ్రామ గ్రామాన.. గడప గడపకూ అంబేద్కరిజాన్ని తీసుకువెళ్లడం ద్వారా రాజ్యాంగ పరిరక్షణకు కృషి చేయాలని రాజ్యాంగ పరిరక్షణ వేదిక పేర్కొంది. నగర పంచాయతీ పరిధిలోని స్థానిక డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కన్వెన్షన్ హాలు నందు ఆదివారం పెనుమాల సుధీర్ అధ్యక్షతన 'గడప గడపకూ అంబేద్కరిజం - భారత రాజ్యాంగం"పై అవగహణ అనే అంశం పై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలువురు వ్యక్తలు మాట్లాడుతూ మనువాద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పౌరుల ప్రాథమిక హక్కులను ఏ విధంగా నిర్వీర్యం చేస్తున్నాయో వివరించి వారికి అవగాహన కలిగించడం ద్వారా, రాజ్యంగ విశిష్టతను తెలియజేసి గ్రామాల్లో అంబేద్కరిజం పటిష్ఠతకు సమిష్టిగా పని చేసేందుకు యువతను సన్నద్ధం చేయాలని సమావేశం తీర్మానించింది. ఈ సమావేశంలో కాశి జగ్జీవన్‌రామ్, ఎం.ఆశీర్వాదం, వడ్డీ నాగేశ్వర రావు, నేరేడుమిల్లి అబ్బులు, పి. డేనియల్, కుంచె చినబాబు, గిడ్ల రమేష్, దేవరపల్లి ఏడుకొండలు, జనిపల్లి సత్యనారాయణ, దాసరి సత్యనారాయణ, పాము ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.



ముమ్మిడివరంలో నిర్వహిస్తున్న రౌండ్ టేబుల్ సమావేశం

రమేష్‌కు పలువురి అభినందన

ప్రజాశక్తి - మండపేట

పట్టణానికి చెందిన కుంచె రమేష్ ఎపి టెన్నిక్వాయిట్ అసోసియేషన్ కోశాధికారిగా నియమితులయ్యారు. కాకినాడలో ఆంధ్రప్రదేశ్ టెన్నిక్వాయిట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వైడి.రామారావు అధ్యక్షతన రాష్ట్ర టెన్ని కోయిట్ అసోసియేషన్ సర్వ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టెన్నిక్వాయిట్ నూతన కార్యవర్గం ఏర్పాటు చేశారు. మండపేటకు చెందిన కుంచే రమేష్ ను ఆంధ్ర ప్రదేశ్ టెన్ని కోయిట్ అసోసియేషన్ కోశాధికారిగా నియమించారు. ఈ సందర్భంగా ఆయన కు పలువురు అభినందనలు తెలిపారు.

రహదారి నిర్మాణానికి చర్యలు చేపట్టాలి

▸ అయినాపురం, సోమిదేవర పాలెం, సురాయిచెరువు గ్రామాలకు చెందిన ప్రజలు

ప్రజాశక్తి - ముమ్మిడివరం

అధ్వాన స్థితిలో ఉన్న ముమ్మిడివరం - కాట్రేనికోన ఆర్అండ్‌బి రహదారి నిర్మాణానికి చర్యలు చేపట్టాలని బాధిత గ్రామాల ప్రజలు డిమాండ్ చేశారు. మండల పరిధిలోని ముమ్మిడివరం- కాట్రేనికోన ఆర్అండ్‌బి ప్రధాన రహదారి దశాబ్ద కాలంగా అధ్వానంగా ఉంది. దీంతో ప్రజల రాకపోకలకు అనుగుణంగా లేదని ఆరోపిస్తూ ఆదివారం బాధిత గ్రామాల ప్రజలు మురమళ్లలోని ఎంఎల్ఎ క్యాంప్ కార్యాలయం నందు ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజును కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బాధిత గ్రామాల ప్రజలు మాట్లాడుతూ గ్రామంలో ఎవరైనా అనారోగ్యానికి గురైతే కనీసం అంబులెన్స్ వచ్చే పరిస్థితి కుడా లేదన్నారు. ఉన్నత చదువులకు దూర ప్రాంతాలకు వెళ్లే విద్యార్థులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని అన్నారు. దీనితో చాలా మంది చదువుకు దూరం అవుతున్నారన్నారు. రైతులు పండించిన పంటలను మార్కెట్‌కు తరలించి పెట్టుబడులు సాధించుకునే పరిస్థితులు తలెత్తాయని అన్నారు. తక్షణమే రహదారి నిర్మాణానికి చర్యలు చేపట్టాలని కోరారు. దీనికి ఎంఎల్ఎ సుబ్బరాజు స్పందిస్తూ తాను గతంలో ఎంఎల్ఏగా పని చేసిన 2014లోనే రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయించానని అన్నారు. తరువాత వచ్చిన పాలకుల నిర్లక్ష్య వైఖరితోనే ఈ పరిస్థితులు తలెత్తాయని అన్నారు. సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి రోడ్డు పునర్నిర్మాణానికి చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అయినాపురం, సోమిదేవరపాలెం, సురాయి చెరువు గ్రామాలకు చెందిన బి.ధర్మేంద్ర, పివి.చక్రవర్తి, ఎస్.త్రినాథరావు, జి.రవి కుమార్, డి.ఈశ్వరరావు, వి.బాలకృష్ణ, బొంతు నాగరాజు, మట్ట సత్తిబాబు, రెడ్డి నాని, ఉంగరాల కుమార్, అయ్యల రమేష్, సానబోయిన చంటి, సలాది సూరిబాబు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.



ఎంఎల్ఎ సుబ్బరాజుకు వినతిపత్రం అందజేత

ముగిసిన ఉల్లాస్ వయోజన విద్యా పరీక్షలు



మండపేటలో పర్యవేక్షిస్తున్న ఎపిఎం రవిరాజు

ప్రజాశక్తి - యంత్రాంగం

జిల్లాలో పలుచోట్ల నిర్వహించిన ఉల్లాస్ వయోజన విద్యా పరీక్షలు ఆదివారం ముగిశాయి. ఈ పరీక్షలను అధికారులు పర్యవేక్షించారు. మండలంలోని 27 పరీక్షా కేంద్రాలలో స్థానిక ఎంపిడిఒ సత్యనారాయణ మూర్తి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉల్లాస్ వయోజన విద్య అసెస్మెంట్ పరీక్షలు విజయవంతంగా ముగిశాయని ఎపిఎం కె. రవిరాజు తెలిపారు. ఈ పరీక్షలకు వయోజనులైన నిరక్షరాస్యులు 793 మందికి గాను 786 మంది హాజరై పరీక్షలు రాసినట్లు రవిరాజు పేర్కొన్నారు. ఈ పరీక్షా కేంద్రాల్లో అంగన్వాడీ కార్యకర్తలు విధులు నిర్వహించగా, విఒఎలు సహాయకులుగా వ్యవహారించారన్నారు. **ఆలమూరు:** మండలంలోని 28 పరీక్షా కేంద్రాలలో నిర్వహించిన ఉల్లాస్ వయోజన విద్య అసెస్మెంట్ పరీక్షలు విజయవంతంగా నిర్వహించామని డిఆండిఎ ఎపిఎం ఎం.ధనరాజు తెలిపారు. ఆదివారం ఏర్పాటు చేసిన ఈ పరీక్షలకు వయోజనులైన నిరక్షరాస్యులు 792 మందికి గాను 788 మంది హాజరయ్యారన్నారు. ఈ పరీక్ష నిర్వహణలో 47 మంది విఒఎలు , ఒక మండల మహిళా సమాఖ్య అకౌంటెంట్, 40 మంది అంగన్‌వాడీ టీచర్ల ఇన్విజిలేటర్ల సహకారంతో మండల పరిషత్ అభివద్ధి అధికారి వారి నేతృత్వంలో మండల విద్యాశాఖ ఆలమూరు వారి సహకారంతో ఈ పరీక్షలు నిర్వహణ చేపట్టినట్లు తెలిపారు. అలాగే ఈ పరీక్షలు రాసిన వారు ఎంతమంది ఉత్తీర్ణత సాధించారనేది మూల్యా ంకనం జరిగిన అనంతరం ఆలమూరు మండల మహిళా సమాఖ్య నుంచి సమాచారాన్ని వయోజన విద్యాశాఖ కోనసీమ జిల్లా శాఖకు అందజేస్తామని పర్యవేక్షకులైన డిఆర్‌డిఎ ఎపిఎం ఎం.ధనరాజు తెలిపారు. **రావులపాలెం:** మండలంలోని 29 ఎంపిపి పాఠశాల నందు ఉల్లాస్ వయోజన విద్య అసెస్మెంట్ పరీక్షలు నిర్వహించారు. రాష్ట్ర పర్యవేక్షకులు పి.శేషు కుమార్, ఎడి డైరెక్టర్ ఆఫ్ అడల్ట్ ఎడ్యుకేషన్ వారు రావులపాడు పంచాయితీ పూరేటివారిచెరువు, ఊబలంక గ్రామాల్లో పరీక్ష కేంద్రాలను సందర్శించారు. కార్యక్రమంలో జిల్లా వయోజన విద్యా శాఖ నోడల్ ఆఫీసర్ జి విజయ భాస్కరరావు , డ్వాక్రా ఎపిఎమ్ అలివేలు మంగమ్మ, సిసి విజయ్ , అంగన్ వాడి టీచర్లు ,విఒఎలు, వాలంటీర్ టీచర్లు పాల్గొన్నారు.



ఆలమూరుల్లో పర్యవేక్షిస్తున్న ఎపిఎం ధనరాజు



రావులపాడులో పర్యవేక్షిస్తున్న నోడల్ అధికారి

అనూస్ సంస్థ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు


ప్రజాశక్తి - ఆత్రేయపురం

మండలం లోని ర్యాలి గ్రామానికి చెందిన అనూస్ సంస్థ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటుచేశారు. ఈ వేసవి కాలంలో ర్యాలి సందర్శకులు, బాటసారుల దాహార్తి తీర్చడానికి స్థానిక అనూస్ హోమ్ వద్ద చలివేంద్రాన్ని ప్రముఖ పారిశ్రామికవేత్త, సౌభాగ్య గ్రూప్స్ అధినేత చిన్నం చంద్రారెడ్డి ప్రారంభించారు. తొలి రోజున చింతా లావణ్య కుమార్ సౌజన్యంతో పుచ్చకాయ జ్యూస్, మజ్జిగ పంపిణీ చేశారు. కార్యక్రమంలో అనూస్ సభ్యులు శ్యామ్ జాదుగర్, అన్నపూర్ణ, తేజశ్రీ, మోహిత్, సీతలు పాల్గొన్నారు.

దేశవ్యాప్తంగా బిసి కులగణన చేయాలి

ప్రజాశక్తి - అమలాపురం

దేశవ్యాప్తంగా బిసి కులగణన చేయాలని జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు లాకా వెంగళరావు యాదవ్ డిమాండ్ చేశారు. కులగణనకు ఆధారంగా బిసిల అభివృద్ధికి ప్రధాని నరేంద్రమోడీ సహకరించాలని ఆయన అన్నారు. ఆదివారం అమలాపురం ప్రెస్ క్లబ్ లో వెంగళరావు యాదవ్ అధ్యక్షతన జాతీయ బిసి సంక్షేమ సంఘం అంబేద్కర్ కోనసీమ జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వెంగళరావు మాట్లాడుతూ స్థానిక ఎన్నికలలో బిసిలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళా బిల్లులో బిసి మహిళలకు సబ్ కోటా కల్పించాలని కోరారు. సుప్రీం కోర్టు, హైకోర్టులలో జడ్జిలా నియామకంలో బిసిలకు రిజర్వేషన్ కల్పించాలని-ావు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా నుండి రాష్ట్ర ఉపాధ్యక్షులు గా మట్ట రాంబాబు, రాష్ట్ర కార్యదర్శులు గా కైల శోభన్ బాబు, కందుల విజయకుమార్, జిల్లా కమిటీ గౌరవ అధ్యక్షులుగా రాయుడు సత్యరుష్, అధ్యక్షులుగా కాటాడి ఉమా మహేశ్వరరావు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కోరశిఖ సుబ్రహ్మణ్యం, ఉపాధ్యక్షులుగా పావులూరి శివరామకృష్ణ, సూరిబోయిన సుబ్రహ్మణ్యం, ట్రెజరర్, అధికార ప్రతినిధిగా కానుబోయిన దుర్గాప్రసాద్, యువజన అధ్యక్షులు గా మందపాటి బాలు, కార్యదర్శి గా కముజు శ్రీనివాసరావు, టేకి వెంకటరమణ ఎన్నుకున్నారు.



నూతనంగా ఎన్నికైన బిసిసంక్షేమ సంఘం నాయకులు

'వాడపల్లి'లో అభివృద్ధి పనులు వేగవంతం


ప్రజాశక్తి - ఆత్రేయపురం

వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి వచ్చే యాత్రికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు అభివద్ధి పనులను వేగవంతం చేస్తున్నట్లు దేవాదాయ ధర్మదాయ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ శ్రీనివాస్ అన్నారు. ఆయన ఆదివారం ఆలయ డిసి నల్లం సూర్య చక్రధర్ రావుతో కలిసి ఆలయ ప్రాంగణంలో యాత్రికులు సౌకర్యార్థం చేపడుతున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజురోజుకి యాత్రికుల రద్దీ పెరుగుతున్న దృష్ట్యా వారికి అనుగుణంగా ఏర్పాట్లను చేస్తున్నామని అన్నారు. యాత్రికులకు విశ్రాంతి గదులు. శ్రీ వకుళ మాత అన్నదాన భవనం, వాష్ రూమ్స్‌ను త్వరితగతిన పూర్తి చేయాలని గుత్తేదారులను ఆదేశించారు . ఈయన వెంట మండల టిడిపి అధ్యక్షులు ముదునూరి వెంకటరాజు, లొల్ల గ్రామ సర్పంచ్ కాయల జగన్నాథం, తదితరులు ఉన్నారు



అభివృద్ధి పనులపై డిసి తో చర్చిస్తున్న ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్

కార్టూ'నిజం'



పోరాటయోధుల స్ఫూర్తి చిరస్మరణీయం



అమలాపురంలో భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ చిత్రపటాల వద్ద పలువురి నివాళి

ప్రజాశక్తి - యంత్రాంగం

స్వాతంత్ర్య పోరాటయోధులు సర్దార్ భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్ సేవలు చిరస్మరణీయమని పలువురు అన్నారు. భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌ల వర్ధంతి కార్యక్రమాల్లో పలువురు పాల్గొన్నారు.

అమలాపురం: సర్దార్ భగత్ సింగ్ సెంటర్ లో ఆదివారం ఆజాద్ ఫౌండేషన్ అధ్యక్షుడు ఆజాద్ నాగ సుధ కొండ ఆధ్వర్యంలో భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌ల వర్ధంతి నిర్వహించారు. కార్యక్రమంలో యొనుమల పద్మ రాజు ,మోకా వెంకట సుబ్బారావు గారపాటి చంద్ర శేఖర్, మామిడిపల్లి త్రిమూర్తులు, పొలానాటి సురేష్, గారపాటి శ్రీనివాస్,కట్టా బుజ్జి, తిరుపూరి సతీష్ తదితరులు పాల్గొన్నారు. **రామచంద్రపురం:** సర్దార్ భగత్ సింగ్ వర్ధంతిని రామచంద్రపురం పాత బస్టాండ్ వద్ద ఆదివారం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎఐటియుసి నాయకులు పి.రాము, సిఐటియు నాయకులు ఎన్.బలరాం, ప్రజా నాట్యమండలి నాయకులు ఎం.ప్రేమానందం, ఆటో యూనియన్ నాయకులు పి.బాపిరాజు, యు.బాలు, జి.రాంబాబు, ఉప్పాడ రాంబాబు, బి.కాశి, ఎన్ సోమిరెడ్డి కార్మికులు తదితరులు పాల్గొన్నారు. **ఆలమూరు:** సమత కార్యాలయం నందు అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో స్వాతంత్ర్య ఉద్యమంలో భగత్ సింగ్ పాత్ర అనే అంశంపై సదస్సు నిర్వహించారు.కార్యక్రమంలో మాజీ విద్యార్థి నాయకులు కె.రామకష్ణ, జి.ఆనంద్, ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వెంకట్, రవికుమార్, విజయ్, కుమార్, శ్యామ్, ప్రసాద్, పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.



రామచంద్రపురంలో భగత్ సింగ్ వర్ధంతిలో పాల్గొన్న వివిధ ప్రజా సంఘాల నాయకులు

అమలాపురం నుంచి భద్రాచలానికి ప్రత్యేక బస్సులు

ప్రజాశక్తి - అమలాపురం

వచ్చే నెల 6న శ్రీరామనవమి సందర్భంగా భద్రాచలం నందు నిర్వహించే శ్రీ సీతా రామ కళ్యాణనాన్ని పురస్కరించుకొని అమలాపురం డిపో నుంచి వచ్చే నెల 5న ఉదయం 8.30 నుంచి రాత్రి 8.30 గంటల వరకు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశామని డిపో మేనేజర్ చల్లా సత్యనారాయణ మూర్తి తెలియజేశారు. ఏప్రిల్ 6న కళ్యాణం పూర్తయిన తర్వాత భద్రాచలం నుంచి అమలాపురం రావడానికి మధ్యాహ్నం1.30 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు ప్రతి అరగంటకు సాధారణ ఛార్జీలతో ప్రత్యేక బస్సులు నడపబడునని అన్నారు. వీటికి ఆన్లైన్లో అడ్వాన్స్ రిజర్వేషన్ సౌకర్యం కలదని, వివరాలకు ఫోన్ నెంబర్ 9959225576కు సంప్రదించాలన్నారు. యాత్రికులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు.

ప్రభుత్వ ప్రకటనపై బేడ బుడగ జంగాల హర్షం

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

బేడ బుడగ జంగాలను ఎస్‌సిలలో చేర్చేందుకు కూటమి ప్రభుత్వం శాసనసభలో తీర్మానం చేయడం హర్షణీయమని బేడ బుడగ సంఘం జిల్లా అధ్యక్షులు పేర్ల దుర్గాప్రసాద్ తదితరులు అన్నారు. ఈ సందర్భంగా వారు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. 2017లో అప్పటి టిడిపి ప్రభుత్వం జెసి శర్మ వన్‌మేన్ కమిషన్ నియమించిందన్నారు. అప్పటినుంచి ఎదురుచూస్తున్న తమకు ఇప్పటికి తమ కల నెరవేరిందని అన్నారు. త్వరలోనే అసెంబ్లీ తీర్మానాన్ని కేంద్రానికి పంపి ఆమోదం తెలుపుతారని అన్నారు. ప్రభుత్వానికి బేడ బుడగ జంగాలు రుణపడి ఉంటారని అన్నారు. హర్షం వ్యక్తం చేసిన వారిలో బేడ బుడగ సంఘ నాయకులు పేర్ల మరిడియ్య, ముగ్గు పెద్దిరాజు, ఉప్పు కోట సత్యం, కళ్యాణం దుర్గరాజు, పేర్ల మహేష్, చెన్నూరు రమణ తదితరులున్నారు.

అనుమతి లేకుండా ఫ్లెక్సీలు, హోర్డింగ్‌ల ఏర్పాటు

ఆదాయం కోల్పోతున్న పంచాయతీలు

ప్రజాశక్తి - ఆత్రేయపురం

మండలంలోని 17 గ్రామాలలో ఎక్కడ చూసినా అనాధికార వాణిజ్య ఫ్లెక్సీలు మరియు హోర్డింగులు దర్శనమిస్తున్నాయి. ఎటువంటి అనుమతులు లేకుండా వీటిని ఏర్పాటు చేయడంతో పంచాయితీలు ఆదాయం కోల్పోతున్నాయి. వీటిపై పంచాయతీ కార్యదర్శులకు ఫిర్యాదు చేసిన వారు పట్టించుకున్న దాఖలాలు లేవు. కార్యదర్శులు ముడుపులు తీసుకుని ఫ్లెక్సీలు పెట్టుకునేందుకు అనాధికారంగానే అనుమతిరిస్తున్నట్టు పలువురు విమర్శిస్తున్నారు. దీంతో బొబ్బర్లంక నుంచి మెర్లపాలెం వరకు ఆర్అండ్‌బి రోడ్డు పొడవున వాణిజ్య ఫ్లెక్సీలు వందల్లో సంఖ్యలో ఉంటున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో ఏదైనా ఫ్లెక్సీ ఏర్పాటు చేయాలంటే పంచాయతీ వారి అనుమతి తీసుకుంటే రోజుకు చదరపు అడుగుకు రూ.1.25 చొప్పున డబ్బులు కట్టించుకుని మూడు రోజులకు అనుమతిస్తారు. అలా కాకుండా సంవత్సరం కాలానికి హోర్డింగ్‌లు పెట్టుకోవడానికి పంచాయతీకి దరఖాస్తు చేసుకుంటే పాలకవర్గంతో తీర్మానం చేసి సంవత్సరానికి అనుమతిస్తారు. కానీ మండలంలోని 17 గ్రామాల పంచాయతీ పరిధిలో ఎక్కడ అనుమతులు ఇచ్చిన సందర్భాలు లేవు. దీనిపై మండల విస్తరణ అధికారికి ఫిర్యాదు చేసిన వారు పట్టించుకోవడం లేదంటూ పలువురు ఆరోపిస్తున్నారు.

అనుమతి లేని ఫ్లెక్సీలను తొలగిస్తాం

మండలంలోని వాణిజ్య ఫ్లెక్సీలు ఏర్పాటు చేసుకోవాలంటే పంచాయతీ అనుమతి తప్పనిసరిగా ఉండాలని మండల పంచాయతీ విస్తరణ అధికారి చంద్రశేఖర్ తెలిపారు. అలాకాకుండా ఎవరైనా అనధికారికంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తే వాటిని తొలగించాలని ఇప్పటికే పంచాయతీ కార్యదర్శులకు ఆదేశాలు జారీ చేశాం.



లొల్ల రేవులో అనుమతులు లేకుండా ఏర్పాటు చేసిన హోర్డింగ్

ఘనంగా వెంకటరెడ్డి జయంతి


అమలాపురంలో దొమ్మేటి వెంకటరెడ్డి విగ్రహం వద్ద నాయకుల నివాళి

ప్రజాశక్తి - యంత్రాంగం

సంఘ సంస్కర్త, విద్యాదాత, పేదల అభ్యున్నతికి కృషి చేసిన దొమ్మేటి వెంకటరెడ్డి 172వ జయంతిని జిల్లాలో పలుచోట్ల ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్ని వెంకటరెడ్డి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

అమలాపురం: అల్లవరం మండలం బోడస కుర్రు గ్రామ వాసి దొమ్మేటి వెంకట రెడ్డి 172 జయంతి అమలాపురంలో ఘనంగా నిర్వహించారు. అమలాపురం హైస్కూల్ సెంటర్లో దొమ్మేటి వెంకటరెడ్డి విగ్రహానికి శెట్టిబలిజలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంఎల్‌సి కుడిపూడి సూర్యనారాయణరావు, సంఘ పెద్దలు సంసాని బుల్లి నాని, చెల్లుబోయిన శ్రీనివాసరావు, కుడిపుడి భాగ్యలక్ష్మి, రెడ్డి సత్య నాగేంద్ర మణి, దొమ్మేటి గోపాలకృష్ణ, మట్టపర్తి నాగేంద్ర, మట్టపర్తి మీరా సాహెబ్ శెట్టి, కుడుపూడి త్రినాథరావు, విత్తనాల శేఖర్, గుత్తుల చిరంజీవి, వాసర్ల వెంకన్న, ఇళ్ల శేషారావు, దొమ్మేటి శ్యాంప్రకాష్ ,చెల్లుబోయిన రమేష్, తదితరులు పాల్గొన్నారు. **ముమ్మిడివరం:** పేదల అభ్యున్నతికి దొమ్మేటి వెంకటరెడ్డి అందించిన సేవలు చిరస్మరణీయమని ప్రభుత్వ విప్, ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు పేర్కొన్నారు. నగర పంచాయతీ పరిధిలోని స్థానిక టిడిపి కార్యాలయం నందు వెంకటరెడ్డి జయంతి నిర్వహించారు. ఈ వేడుకల్లో ఎంఎల్ఎ సుబ్బరాజు ముఖ్య అతిథిగా పాల్గొని వెంకట రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేచి ఆయన మాట్లాడుతూ శెట్టిబలిజ కులానికి సంఘంలో గుర్తింపు తీసుకురావడమే గాక వెంకటరెడ్డి ఎంతో మంది పేదలకు సేవలందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్ఎ చెల్లి వివేకానంద, గుత్తుల సాయి,చెల్లి అశోక్,తాడి నరసింహారావు,టేకుమూడి లక్ష్మణరావులతో పాటు కూటమి నాయకులు, కార్యకర్తలు అదిక సంఖ్యలో పాల్గొన్నారు. **మండపేట:** స్థానిక శెట్టిబలిజ సంఘం ఆధ్వర్యంలో శెట్టిబలిజ కళ్యాణ మండపంలో దొమ్మేటి వెంకటరెడ్డి జయంతి నిర్వహించారు. పట్టణ సంఘం అధ్యక్షులు పంపన శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో వెంకటరెడ్డి చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారు మాట్లాడుతూ ఐక్యతతో అంతా కలిసిమెలిసి ముందుకు వెళ్లాలని సంఘం కోసం ప్రతి ఒక్కరూ పోరాడాలన్నారు. స్తోమత లేక విద్యకు దూరమైన పేదల వర్గాల పిల్లలకు పాఠశాల వద్దే భోజనం ఏర్పాట్లు చేసి విద్యను అందించిన విద్యాదాత దొమ్మేటి వెంకటరెడ్డి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కుక్కల రామారావు, చింతపల్లి రామకృష్ణ, మట్టపర్తి గోవిందరాజు, పిల్లి శ్రీనివాస్, గుత్తుల వీరబ్రహ్మం మాస్టారు, చొల్లంగి రాజశేఖర్, సూరంపూడి సత్యప్రసాద్, నామాల చంద్రరావు, చొల్లంగి గోవిందు, పెంకె వెంకటరావు,యాండ్ర ప్రభాకర్ రావు, కుక్కల శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు. **కపిలేశ్వరపురం:** దొమ్మేటి వెంకటరెడ్డి జయంతిని నల్లూరు గ్రామంలో సీతారామ శెట్టిబలిజ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. సంఘ పెద్దలు మేడిశెట్టి వెంకట్రావు, పిల్లి గోవింద రాజు, ఎన్ కొండయ్య,గుత్తుల ప్రసాద్, తదితరులు, యూత్ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం స్వీట్స్, పులిహార, మజ్జిగ ప్యాకెట్లు అందజేశారు. తొలిత వెంకటరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘననివాళులర్పించారు. **కొత్తపేట:** శెట్టిబలిజల అభివృద్ధికి నిరంతరం శ్రమించిన మహనీయుడు దొమ్మేటి వెంకటరెడ్డి అని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు రెడ్డి సుబ్రహ్మణ్యం అన్నారు. కొత్తపేట ఆర్ఎస్. బిసి.కన్వెన్షన్ హాల్ ప్రాంగణం లో మండల శెట్టిబలిజ సంఘం ఆధ్వర్యంలో దొమ్మేటి వెంకటరెడ్డి జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా రెడ్డి సుబ్రహ్మణ్యం హాజరై దొమ్మేటి వెంకటరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మండల శెట్టిబలిజ సంఘ అధ్యక్షుడు కముజు వెంకటేశ్వరరావు, దాసరి వీర వెంకట సత్యనారాయణ, రెడ్డి రామకృష్ణ, మట్టపర్తి భారతి, ఫణి,కడలి పెరుమాళ్ళు,గుబ్బల సత్తిపండు ,రెడ్డి చంటి, దూనబోయిన శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



కొత్తపేటలో దొమ్మేటి వెంకటరెడ్డి విగ్రహం వద్ద నాయకుల నివాళి


బూరయ్య మృతదేహాన్ని వద్ద నివాళర్పిస్తున్న ఎంఎల్ఎ

టిడిపి నాయకుడు బూరయ్య మృతి

ప్రజాశక్తి - రావులపాలెం

టిడిపి సీనియర్ నాయకుడు మాజీ టియన్‌టియుసి అధ్యక్షుడు పున్నపు సూర్యనారాయణ (బూరయ్య)(70) అనారోగ్యంతో ఆదివారం మృతి చెందారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ బండారు సత్యానందరావు పార్థివ దేహాన్ని సందర్శించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బూరయ్య మృతి టిడిపికి తీరని లోటని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. ఆయన వెంట జక్కంపూడి వెంకటస్వామి, గుత్తుల పట్టాభిరామారావు,కాసా విజయ సాగర్,కంటంశెట్టి శ్రీనివాసరావు, నందం వీర వెంకట సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.


ట్రోఫీ అందుకుంటున్న విజేత వీరభద్రరావు

ఎడ్ల పరుగు పందెంలో గుమ్మిలేరుకు ప్రథమం

ప్రజాశక్తి - ఆలమూరు

కాకినాడ జిల్లా సామర్లకోటలో ఆదివారం జరిగిన రాష్ట్రస్థాయి ఎడ్ల పరుగు ప్రదర్శన పోటీలలో ఆలమూరు మండలం గుమ్మిలేరుకు ప్రథమ, తృతీయ స్థానాలు లభించాయి. రాష్ట్ర స్థాయిలో ఎడ్ల పరుగు ప్రదర్శన పోటీలు ఎక్కడ జరిగినా గుమ్మిలేరుకు చెందిన కోర వీరభద్రరావు ఎడ్లు ఉత్తమ ప్రతిభ కనబరుస్తూ ప్రథమ స్థానంలో మెరుస్తు పలువురి ప్రశంసలు అందుకుంటున్నాయి. దీనిలో భాగంగానే సామర్లకోటలో జరిగిన రాష్ట్రస్థాయి ఎడ్ల పరుగు ప్రదర్శన పోటీలలో గుమ్మిలేరు రైతు కోరా వీరభద్రరావు మరోసారి ప్రథమ, తృతీయ స్థానాలు సాధించి పెద్దాపురం ఎంఎల్ఎ, మాజీ ఉపముఖ్యమంత్రి నిమ్మకాయల చిన్న రాజప్ప చేతుల మీదుగా బహుమతులను స్వీకరించారు. రాష్ట్రస్థాయి ఎడ్ల పరుగు ప్రదర్శనలో మరోసారి సత్తా చాటిన కోరా వీరభద్రరావును నాయకులు, రైతులు అభినందించారు.

నీటి ఎద్దడి నివారణకు చర్యలు

ప్రజాశక్తి - పెద్దాపురం

మండల పరిధిలో వేసవి నీటి ఎద్దడి లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని పెద్దాపురం ఎంపిపి పెంకే సత్యవతి అన్నారు. ఆదివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశానికి ఆమె అధ్యక్షత వహించి మాట్లాడారు. వేసవి సందర్భంగా మెట్ట గ్రామాల్లో నీటి ఎద్దడి లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ఎంపిడిఒ డి.శ్రీలలిత మాట్లాడుతూ ప్రతి గ్రామంలో మంచినీటి బోర్లు, స్పాట్ డెలివరీ ట్యాంకులు, మంచినీటి సరఫరా పైపులైన్లు ప్రతి గ్రామపంచాయతీ అధికారులు, సిబ్బంది పరిశీలన జరిపించి నీటి ఎద్దడి ఏర్పడకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. తహశీల్దార్ సిహెచ్.వెంకట లక్ష్మి మాట్లాడుతూ ప్రతి గ్రామ పరిధిలో రెవెన్యూ సంబంధిత సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు కృషి జరుగుతుందన్నారు. డిప్యూటీ డిఇఒ ఈరంకి ప్రభాకరశర్మ తదితరులు పాల్గొన్నారు.

పోలీసులకు సత్కారం

ప్రజాశక్తి - యానాం

దొంగతనం కేసులో సబ్ జైల్లో రిమాండ్‌లో ఉన్న కనకాల వెంకటేశ్వర్లు తప్పించుకుని పారిపోయి కొద్ది గంటల వ్యవధిలోనే అతనని అరెస్టు చేసిన క్రైం పోలీసులు పబ్బినీడి ఏసుబాబు, మల్లాడి గణేష్, దేవరపల్లి సురేష్‌లను సిఐ షణ్ముగం ఆదివారం సత్కరించారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ సిఐ గూటం శివగణేష్, తోటి పోలీసులు పాల్గొన్నారు.


అంగరలో డాక్టర్ బలుసు సుబ్బారావును సన్మానం

డాక్టర్ సుబ్బారావు సేవలు అభినందనీయం

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

ప్రముఖ వైద్యులు డాక్టర్ బలుసు సుబ్బారావు చేసిన సేవలు అభినందనీయమని మండపేట మాజీ ఎంఎల్ఎ బిక్కిన కృష్ణార్జున చౌదరి అన్నారు. ఆదివారం అంగర జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో అంగర, పడమరఖండ్రిక సంయుక్త ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ లు వాసా కోటేశ్వరరావు, తిరునాతి ఆదిలక్ష్మి వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన డాక్టర్ బలుసు సుబ్బారావు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. మాజీ ఎంఎల్ఎ కృష్ణార్జున చౌదరి, జడ్‌పిటిసి సభ్యుడు పుట్టపూడి వీర వెంకట సూర్యనారాయణ, డిసిఎంఎస్ మాజీ చైర్మన్ రెడ్డి ప్రసాద్, బలుసు జానకిరామయ్య అధికార ప్రతినిధి పుచ్చల శ్రీనివాస్, డాక్టర్ రత్నకుమారి ఎంపిహెచ్ఇఒ జె.మల్లికార్జునుడు, హెచ్ఇ బి.రామారావు తదితరులు పాల్గొని మాట్లాడారు.బలుసు రుద్రయ్య మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన విశేష సేవలు గూర్చి కొనియాడారు. అంగర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సమీపంలో రూ.75లక్షలతో నిర్మించిన అదనపు భవనం ఆసుపత్రికి బలుసు సుబ్బారావు పేరును ప్రకటించాలని మాజీ ఎంఎల్ఎ బిక్కిన కృష్ణార్జున చౌదరి కోరారు. రూ 20లక్షల తో ఒక ఫండ్ నుఏర్పాటుచేసి వాటి నుండి వచ్చిన వడ్డీ తో పేద విద్యార్థులకు ఉపకార వేతనాలు అందించడంలో డాక్టర్ సుబ్బారావుకే దక్కుతుందని డిసిఎమ్ఎస్ మాజీ చైర్మన్ రెడ్డి ప్రసాద్ కొనియాడారు. సన్మాన గ్రహీత బలుసు సబ్బారావు మాట్లాడుతూ తాను రుద్రయ్య మెమోరియల్ ట్రస్టు, వసుంధర మెమోరియల్ ట్రస్టు ద్వారా సేవా కార్యక్రమాలు చేయడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం డాక్టర్ బలుసు సుబ్బారావును ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో బలుసు జానకిరామయ్య, చుంద్రు సురేష్, ఎంపిటిసి సభ్యుడు అడ్డాల శ్రీనివాస్, తిరునాతి వెంకటేశ్వరరావు, డాక్టర్ రత్న కుమారి, జె.మల్లికార్జునుడు, బలుసు సుబ్బారావు కుటుంబ సభ్యులు, అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

కేశవస్వామిని దర్శించుకున్న ఎపి మైన్స్ జెడి

ప్రజాశక్తి - ఆత్రేయపురం

ర్యాలి జగన్మోహిని కేశవ, గోపాల స్వామి వార్లను ఆంధ్రప్రదేశ్ మైన్స్ జాయింట్ డైరెక్టర్ శ్రీనివాసరావు ఆదివారం దర్శించుకున్నారు. ముందుగా ఆలయ కార్య నిర్వహణ అధికారి బివి.రమణమూర్తి, అర్చకులు ఆలయ మర్యాదలతో ఆయనకు స్వాగతం పలికారు. ఆయన స్వామివారి దర్శించుకున్న అనంతరం ఆశీర్వ చనం చేయించి స్వామి వారి శేషవస్త్రం, చిత్రపటం, చరిత్ర పుస్తకం అందజేశారు.

ఘనంగా వీరభద్ర స్వామి సంబరం

ప్రజాశక్తి -మామిడికుదురు

పెదపట్నంలంకలో ఆదివారం వీరభద్ర స్వామి సంబరం ఘనంగా జరిగింది వీరశైవ నృత్యాలు, బాణసంచా కాల్పులు తో వైనతేయ గోదావరి రేవుకు ఊరేగింపుగా వెళ్లారు. అక్కడ పినిశెట్టి వినయ్ ఆధ్వర్యంలో జమ్మి చెట్టు వద్ద ప్రత్యేక పూజలు చేశారు కళాకారుల నృత్యాలు యాత్రికులను ఆకట్టుకున్నాయి ఈ సందర్భంగా భారీ అన్నదానం నిర్వహించారు


చిత్రపటాన్ని అందిస్తున్న ఆలయ ఇఒ సత్యనారాయణ రాజు

విఘ్నేశ్వర స్వామిని దర్శించుకున్న ఉద్యోగుల సంఘం జెఎసి

ప్రజాశక్తి - అయినవిల్లి

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అయినవిల్లి విఘ్నేశ్వర స్వామిని ఆదివారం రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జెఎసి అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు సంసాని శ్రీనివాసరావు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యనిర్వహణాధికారి ఆలయ మర్యాదలతో వీరికి ఘన స్వాగతం పలకగా అర్చకులు వేద ఆశీర్వచనం, తీర్థ ప్రసాదములు అందజేసి, శేష వస్త్రముతో సత్కరించారు. అనంతరం వారికి స్వామివారి చిత్రపటం బహూకరించారు వారి వెంట కొత్తపేట నియోజకవర్గ నాయకులు కెవి.రెడ్డి, ఉద్యోగుల సంఘం నాయకులు తదితరులు ఉన్నారు.


సత్కరిస్తున్న ద్రావిడ సంఘ ప్రముఖులు

గౌరీమల్లిక్‌కు ఘన సన్మానం

ప్రజాశక్తి - ఆలమూరు

చింతలూరుకు చెందిన ప్రముఖ శతకకర్త కామవరపు మల్లికార్జునరావు(గౌరీమల్లిక్)ను ఆంధ్ర ఆరామ ద్రావిడ సంక్షేమ సంఘం వారు తమ తృతీయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం ఘనంగా సత్కరించారు. రాజమహేంద్రవరంలో జరిగిన ఈ కార్యక్రమంలో గౌరీ మల్లిక్ తెలుగు భాషకు చేస్తున్న సేవలను వారు కొనియాడారు. గౌరీ మల్లిక్ ఇప్పటి వరకు 9 శతకాలు, 3 త్రిశతులు, 3 ద్విశతి సంకలనాలు ,సంస్కృత నీతిశ్లోకాలు పుస్తకాలను రచించారు. వీరు ప్రస్తుతం ఆలమూరు బొబ్బా జయశ్రీ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల నందు తెలుగు పండితులుగా విధులు నిర్వహిస్తున్నారు. ప్రతి ఉదయం నూతన పద్యం రచించడంతో రోజును ప్రారంభించడం కవి గౌరీ మల్లిక్ కు అలవాటు. సత్కారం పొందిన ఆయనకు పలువురు అభినందనలు తెలిపారు.



పాల్గొన్న ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు

ఘనంగా ఇఫ్తార్ విందు

ప్రజాశక్తి - ముమ్మిడివరం

రంజాన్ మాసం సందర్భంగా ముస్లింలకు టిడిపి ఆధ్వర్యంలో స్థానిక పార్టీ కార్యాలయం ఆవరణలో ఆదివారం ఘనంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఇఫ్తార్ విందులో ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు పాల్గొని మాట్లాడుతూ తమ ప్రభుత్వం మతసామరస్యాన్ని పాటించడంలో ముందు వరుసలో ఉంటుందన్నారు. రంజాన్ ప్రాధాన్యతను గురించి ముస్లిం పెద్దలు వివరించారు. కార్య క్రమంలో ఎంఎల్‌సి పేరాబత్తుల రాజశేఖర్, చెల్లి అశోక్, గుత్తుల సాయి, గొల్ల కోటి దొరబాబు లతో పాటు పలువురు ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

27 నుంచి నూకాలమ్మ జాతర

ప్రజాశక్తి -మామిడికుదురు

మండల కేంద్రమైన మామిడికుదురు గ్రామ దేవత నూకాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు ఈనెల 27 నుంచి ఏప్రిల్ 4 వరకు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు ఈ ఉత్సవాల్లో భాగంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారన్నారు.

సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ


ప్రజాశక్తి - యు కొత్తపల్లి

అనారోగ్యంతో బాధ పడుతూ చికిత్స చేయించుకున్న బాధితులకు ఆదివారం సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మాజీ ఎంఎల్ఎ ఎస్‌విఎస్ఎన్.వర్మ చేతుల మీదుగా పంపిణీ చేశారు. అమీనాబాద్‌కు చెందిన సికోటి స్రవంతి కుటుంబానికి రూ.40,650, సూరాడ కామేశ్వరరావుకి రూ.15,343 రూపాయల చెక్కులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు నాణ్యమైన వైద్యం అందించేందుకు సిఎం చంద్రబాబు ఇంటి పెద్ద కొడుకుగా ఆదుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు అనిశెట్టి సత్యానందరెడ్డి, సికోటి నానాజీ, సనపయ్య, చోడిపల్లి ప్రసాద్, కోడా జగన్నాథం, బాదిన నాగేశ్వరరావు పాల్గొన్నారు.

పని భారం ఎక్కువ.. సిబ్బంది తక్కువ

ప్రజాశక్తి - రామచంద్రపురం

వేసవికాలం విద్యుత్ అవసరాలు విపరీతంగా పెరుగుతున్నాయి. విద్యుత్ వాడకం పెరగడంతో తరచూ ట్రాన్స్ఫార్మర్ల సమస్య అధిక వాడకంతో మీటర్లలోను సమస్యలు ఏర్పడుతుంటాయి. దీంతోపాటు వ్యవసాయానికి అధిక విద్యుత్ నీరు తోడుకునేందుకు రైతులు ఉపయోగిస్తారు దీంతో విద్యుత్ వాడకం విపరీతంగా పెరిగి దీని వల్ల ఉత్పన్నమయ్యే సమస్యల పరిష్కారానికి సిబ్బంది కూడా అధికంగా శ్రమించాల్సి ఉంది. అయితే విద్యుత్ శాఖలో స్తంభాలు ఎక్కి వేసవికాలంలో అధిక ఉష్ణోగ్రతలలో పనిచేయడం కష్టంతో కూడుకున్న పని. దీనిని తోడు రాత్రి సమయంలోనూ విద్యుత్ సమస్యలు లైన్మెన్లు పరిష్కరించవలసి వస్తుంది. పని భారం అధికమైన సిబ్బంది తక్కువగా ఉండటంతో విద్యుత్ శాఖలో పనిచేస్తున్న లైన్ మాన్లకు పని భారం అధికమై ఏం చేయాలో తోచలేని పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కె.గంగవరం మండలంలో 26 గ్రామపంచాయతీలకు సరిపడిన సిబ్బంది లేకపోవడంతో విద్యుత్ సమస్యలు ఏర్పడినప్పుడు గ్రామస్తులు ఇబ్బందులకు గురికావాల్సి వస్తుంది. మండలంలోని దంగేరుకు 14 ఉపగ్రామాలు ఉన్నాయి ఇక్కడ రెండేళ్లుగా లైన్మెన్ లేకపోవడంతో ఇన్చార్జి లైన్మెన్ ను నియ మించారు. అదేవిధం గా శివల గ్రామానికి లైన్మెన్ లేకపోవడంతో గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారు. ఇక్కడ మూడు గ్రామాలకు ఒకే లైన్మెన్ పని చేయవలసి వస్తుంది. అదేవిధంగా పలు గ్రామాల్లో లైన్మెన్లు అధిక హేమలెట్ గ్రామాల్లో పని చేయవలసి వస్తుంది. వేసవిలో లైన్మెన్ లో కొరతను తగ్గించాలని, మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు విద్యుత్ శాఖ అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు. దీనిపై ఎడిఎ మురళీమోహన్ ను వివరణ కోరగా ప్రస్తుతం కొన్ని గ్రామాల్లో లైన్మెన్లు తక్కువగా ఉన్నారని మేలో ట్రాన్సఫర్ లు జరుగుతాయని అప్పుడు సిబ్బంది భర్తీ చేస్తారన్నారు. వేసవిలో అవసరమైన సిబ్బందిని నియమించి విద్యుత్ సమస్యలు వచ్చిన వెంటనే పరిష్కరించాలని ఆయా గ్రామాల ప్రజలు ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.


విద్యుత్ స్తంభంపై పనిచేస్తున్న లైన్మెన్

నేరాలు ఘోరాలు

చోరీ కేసుల్లో నిందితుని అరెస్టు

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

రూరల్ సర్కిల్ పరిధిలో పలు చోరీలకు పాల్పడిన నిందుతుడిని అరెస్టు చేసినట్లు సిఐ చైతన్యకృష్ణ తెలిపారు. ఆదివారం తిమ్మాపురం పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. యు.కొత్తపల్లికి చెందిన బొండపల్లి ఏసుకుమార్ లారీ డ్రైవర్‌గా పని చేస్తున్నాడని, చిన్నతనంలో తల్లి చనిపోవడం, తండ్రి పర్యవేక్షణ లేకపోవడంతో వ్యసనాలకు బానిసై, బైక్ చోరీలను వృత్తిగా చేసుకున్నాడని తెలిపారు. ఇతనిపై ఉభయ గోదావరి జిల్లాలో 10 కేసులు నమోదయ్యాయన్నారు. తిమ్మాపురంలో వాహన తనిఖీలు చేస్తుండగా ముద్దాయిని అదుపులోకి తీసుకుని, 18 బైకులు, బొమ్మూరు పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగతనం చేసిన రెండు బంగారు ఉంగరాలు, గొలుసును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ట్రైనీ ఐపిఎస్ అధికారి, తిమ్మాపురం ఎస్‌హెచ్ఒ ఆర్.సుస్మిత, ఎస్ఐలు రవీంద్రబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

వరకట్నం వేధింపులపై కేసు

ప్రజాశక్తి - ఆత్రేయపురం

అదనపు కట్నం తేవాలంటూ భార్యను వేధిస్తున్న భర్త, అత్తమామలు, ఆడపడుచులపై పోలీసులు కేసు నమోదు చేశారు .ఆదివారం వారు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని ఉచ్చిలి గ్రామానికి చెందిన తీపర్తి భవానీకి,. పెరవలి మండలం తిపర్రు గ్రామానికి చెందిన తీపర్తి సత్యనారాయణతో 2018 లో వివాహం పెద్దల సమక్షంలో జరిగింది. వీరికి ఒక పాప ఉంది. భర్త పెయింటింగ్ పని చేసుకుని భార్య, పాపను పోషించుకుంటున్నాడు. పెళ్లి సమయంలో రూ.2 లక్షల కట్నం, రూ. 50 వేలు ఆడపడుచు కట్నంఇచ్చారు. ఇటీవల కాలంలో సత్యనారాయణ తాగుడుకు బానిస అయ్యాడు. అదనపు కట్నం తేవాలంటూ భార్యను రోజు వేధించేవాడు. దీనికి తోడు అత్తమామలు ఆడపడుచులు పెట్టే వేధింపులు తట్టుకోలేక ఆమె ఆదివారం స్థానిక స్టేషన్లో ఫిర్యాదు చేసింది. బాధితురాలి ఫిర్యాదు పై భర్త అత్త మామ ఆడపడుచులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఎస్.రాము తెలిపారు

బైకు దొంగల అరెస్టు 31 బైకుల స్వాధీనం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

నగరంలోని ప్రకాష్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో బైకుల చోరీలు పెరిగిన నేపథ్యంలో సిఐ షేక్ బాజీలాల్ ఆధ్వర్యంలో ఎస్ఐ ఎస్.శివప్రసాద్, ఆధ్వర్యాన ప్రత్యేక నిఘా పెట్టారు. ఆర్‌టిసి కాంప్లెక్స్ వద్ద నల్లజర్ల మండలానికి చెందిన ఇద్దరు నిందితులు తూర్ల సోమయ్య, చీర్ల కిషోర్‌ను అదుపులోనికి తీసుకున్నారు. వారి వద్ద నుంచి 31 బైకులను స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. బైకుల విలువ సుమారు రూ.16 లక్షలు ఉంటుందని తెలిపారు. బైకులను రికవరీ చేయడంలో ప్రతిభ కనపరిచిన ప్రకాష్ నగర్ సిఐ షేక్ బాజీలాల్, ఎస్ఐ ఎస్.శివ ప్రసాద్, సిబ్బందిని ఎస్‌పి డి.నరసింహ కిషోర్ అభినందించారు.

దాడి చేసి బైకు అపహరణ

ప్రజాశక్తి - చాగల్లు

మార్కొండపాడు గ్రామ శివారు కుంకుడిమిల్లి గ్రామానికి చెందిన పెద్దింటి రామకృష్ణపై గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేసి ఆయన బైకుతో పరారైన సంఘటన ఆదివారం మీనానగరంలో చోటు చేసుకుంది. తన కోళ్ల ఫారాల నుంచి ఇంటికి వెళు తుండగా ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు తనను గాయపరిచి తన బుల్లెట్ మోటార్ సైకిల్ తీసుకుని పారిపోయినట్టు రామకృష్ణ తెలిపారు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు ఆయనను చాగల్లు ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

బాలిక అదృశ్యంపై ఫిర్యాదు

ప్రజాశక్తి - చాగల్లు

మార్కొండపాడు గ్రామానికి చెందిన బాలిక ఈ నెల 21వ తేదీ నుంచి అదృశ్యమైనట్టు ఆమె తల్లిదండ్రులు ఆదివారం పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీనిపై కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ కె.నరేంద్ర తెలిపారు.

పేకాట స్థావరాలపై పోలీసుల దాడి

ప్రజాశక్తి - సీతానగరం

పేకాట స్థావరాలపై సీతానగరం పోలీసులు ఆదివారం దాడులు చేశారు. ఈ దాడుల్లో 13 మందిని అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి రూ.8,400 నగదు, మూడు బైకులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను కోర్టులో హాజరు పరుస్తామని ఎస్ఐ రామ్‌కుమార్ తెలిపారు.

దాడికి ఘటనపై కేసు నమోదు

ప్రజాశక్తి - గొల్లప్రోలు

రేష్ డ్రైవింగ్ చేస్తూ ప్రశ్నించిన వారిపై దాడికి పాల్పడిన వారిపై పోలీసులు కేసు నమోదు చేశారు. శనివారం జరిగిన ఈ సంఘటనకు సంబంధించిన వివరాలను పోలీసులు ఆదివారం వెల్లడించారు. శనివారం గొల్లప్రోలు బైపాస్ తాటిపర్తి రోడ్డు ప్రాంతంలో రేష్ డ్రైవింగ్ చేస్తున్న వారిని ఆ మార్గంలో వెళ్తున్న తాటిపర్తికి చెందిన మురాళిశెట్టి సూర్యతేజ, పేకేటి ప్రసాద్ ప్రశ్నించారు. అ సమయంలో ఆ వ్యక్తులకు సంబంధించిన మరికొం తమంది వచ్చి సూర్యతేజ, ప్రసాద్‌పై దాడికి దిగారు. ఈ దాడిలో గాయపడిన ఇద్దరిని పిఠాపురం ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై ఎస్ఐ ఎన్.రామకృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

కోడిపందేలపై పోలీసుల దాడి

ప్రజాశక్తి - సీతానగరం

ఆదివారం ఉండేశ్వరపురం గ్రామ శివారు తోటల్లో కోడిపందేలు నిర్వహిస్తున్నట్టు సమాచారం అందడంతో సీతానగరం పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో రెండు కోడిపుంజులు, రెండు కోడి కత్తులు, రూ.5 వేల నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నలుగురిని పోలీసులు అరెస్టు చేశారు. వారిని కోర్టులో హాజరు పరుస్తామని ఎస్ఐ డి.రామ్‌కుమార్ తెలిపారు.

ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి - కాకినాడ

నగరంలోని ట్రెజరీ కాలనీ పార్కులోఉచిత కంటి, దంత వైద్య పరీక్షలు నిర్వహించారు. ట్రెజరీ కాలనీ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ పి.రాజా రాంజీ ఆధ్వర్యంలో పి.సత్యనారాయణ, పండు, వై.సత్య నారాయణ, టెంట్ హౌస్ సురేష్, కాలనీ సెక్రటరీ జి. రాజేష్ సహకారంతో శిబిరాన్ని నిర్వహించారు. దిలీప్ విజన్, పార్థ డెంటల్ వైద్యులు, సిబ్బంది సేవలందించారు.